# కర్నూలు । నంద్యాల వార్త

11 అక్టోబర్ , 2024 శుక్రవారం పేజీలు 4


## శ్రీదుర్గామాత నిమజ్జన ఏర్పాట్లను.. పరిశీలించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఈనెల 13న ఆదివారం జరిగే శ్రీదుర్గామాత నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం పరిశీలించారు. తుంగభద్ర నదీతీరంలో ఉన్న సంకల్పబాగ్ నందు ప్రతి యేట దుర్గామాతల విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. అలాగే ఈ ఏడాది కూడ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు తనవంతుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతియేడాదికి నగరంలో దుర్గామాత విగ్రహాల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈఏడాది వందకుపైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలిరానున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు నగర ప్రజలందరు కుల, మతాలకతీతగా ప్రతి యేడాది దుర్గామాత నిమజ్జనోత్సవంతో పాల్గొంటున్నారని



ఈఏడాది కూడ అదే ఉత్సాహంతో పాల్గొనాలని ఆయన కోరారు. తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం ఉన్నందు వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన మహోత్సవానికి వస్తున్న భక్తులకు, ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న టీజీ తెలిపారు. ఈకార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, జగన్, విట్టల్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి కొండ కరిగిపోతుంది..!?



- ఆగని మట్టి తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**ఆలూరు రూరల్, అక్టోబర్10, ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామానికి చెందిన 969 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ పొలంలో ఉన్న ఎర్రమట్టిని అక్రమార్కులు తరలించుకు పోతున్నారు. ఇరిగేషన్ అలాగే రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా రాత్రికి రాత్రే పెద్ద పెద్ద టిప్పర్లల్లో హత్తిబెళగల్ గ్రామానికి చెందిన ఇసుక మరియు ఎర్రమట్టి డాన్ పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రానికి చెందిన సిందవళం క్రాస్ వద్ద అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి పెట్రోల్ బంకు నిర్మాణం చేపడుతుండడంతో అక్కడికి దాదాపుగా 200 నుండి 400 టిప్పర్ల ఎర్రమట్టిని తరలించినట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఒక ట్రిప్‌కు రూ.5వేలు నుండి రూ.10వేలు దాకా వసూళ్ల చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అయితే మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు. ఇందులో అధికారుల పాత్ర కూడా ఉందంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా కూడా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అధికారులకు మామ్ముళ్ల అందాయోమనన్నా అనుమానాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. రైతులు, గ్రామ స్తులు దీని పై ఆ గ్రామానికి చెందిన వీఆర్వో రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకు న్నారంటూ గ్రామస్తులు ఆరో పిస్తున్నారు.



**ఇదే విషయం పై ఆలూరు తహసీల్దార్ గోవింద్ సింగ్‌ను వివరణ అడగ్గా...**

మా దగ్గరకు అనుమతి కొరకు వచ్చారని సంబంధిత రైతు నాగిరెడ్డి సర్వేనంబర్ 969లో మా అవసరం నిమిత్తం 20 ట్రాక్టర్ల మట్టిని తవ్వుకుంటా మంటూ అనుమతి అడగ్గా అయితే మాకు ఎలాంటి సంబంధంలేదంటూ ఇరిగేషన్ శాఖ, మైనింగ్ శాఖల నుంచి అనుమతి తీసుకువస్తే అనుమతి ఇస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు.



## భూస్వామికి.. బాధలు..!

- దిబ్బగా మారిన దేవాలయం
- 6 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ధర్మకర్త పదవి
- ఈఓ ఉన్నాడా.. లేడా..
- ధర్మకర్త నియామకం జరిగేనా..?



**తిరుపతి లడ్డు.. అందరి దృష్టిని అకర్షిస్తూ సంచలనానికి కేంద్ర బిందువు అయిన తిరుపతి లడ్డు నాణ్యత అందరి నోట్లో నానుతుంది. దీంతో దేవాలయాల అలనా పాలనపై అందరి దృష్టి పడింది. ఇది అరంభశూరత్వమా అని చర్చ జరిగేలోపు తెలుగుదేశం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి అలయ అధికారి నిర్వహణపై ఎలాంటి అధికారాలు లేకుండా దేవాలయాల నిర్వహణ బాధ్యత ధర్మకర్త మండలే నిర్వహించేలా జీఓ విడుదలకు సిద్ధమైంది. ఇది మంచి నిర్ణయమే. కానీ క్షేత్రస్థాయిలో సమూలంగా మార్పులు చేయకపోతే ఇలాంటి నిర్ణయాల వల్ల ఒరిగేదేదీ లేదని పెదవి విరుపు.**

**మిడుతూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** లక్షల్లో అదాయం ఉన్నా దేవాలయాల పరిశుభ్రతపై దృష్టి పెట్టకపోవడంతో అలయాలు దిబ్బగా మారి శిథిలావస్థను తలపిస్తున్నాయి. ఇదేకోవలో మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం ముందు వరుసలో ఉంటుంది. అ స్వామి కోటీశ్వరుడు 117 ఎకరాల భూస్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామికి బాధలు. ఏటేటా మాన్యం అదాయం లక్షల్లో రాబడి ఉంది. అడుగడుగునా స్వామి సేవకై అయకట్లు ఉంటారు. కానీ దేవాలయం పరిశుభ్రంగా ఉండదు. దేవాలయం అవరణ దిబ్బను తలపిస్తూ పశువులకు నివాస యోగ్యమైంది. దాదాపు అరు సంవత్సరాలుగా ధర్మకర్త పదవి ఖాళీ. ఇన్‌చార్జ్ అధికారి నియంత్రణలో దేవాలయం ఉండేది. ఇటీవల ఈఓగా బాధ్యతలు చేపట్టిన అధికారి సస్పెండ్ అయినట్లు తెలిసింది. మరి ఇక్కడ మరో అధికారి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లే. ధర్మకర్త లేదు, ఈఓ ఎక్కడ ?





• వివరాలు 2లో

## నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 136 దరఖాస్తులు

**నందికొట్కూరు.అక్టోబర్ 10,ప్రభాతవార్త:** నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 10 మద్యం దుకాణాలకు గాను 136 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినట్లుగా ఎక్సైజ్ సి.ఐ. రామాంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక స్టేషన్‌లో సి.ఐ.మాట్లాడుతు ప్రతి మండల కేంద్రంలో జనసామర్థ్యం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ప్లెక్సీలు, బోర్డుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని, ఆసక్తి కలిగిన వారు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించడంతో మద్యం దుకాణాల కొరకు 136 దరఖాస్తులు వచ్చాయన్నారు.ఎన్నడు లేని విధంగా ఈ-పాలసీ లైసెన్స్ దారులకు అధిక లాభాలు వచ్చేందుకు నూతన మద్యం పాలసీ 2024-26 20శాతం మార్జిన్(పర్సెంటేజ్) ఇవ్వడం వలన కోట్లలో ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చునని సిఐ తెలిపారు. నందికొట్కూరు షాప్ నెం. 25కు 11 దరఖాస్తులు, 26వ షాప్ 12, 27వ షాప్ 19, 28వ షాప్‌కు 14, నందికొట్కూరు రూరల్ 29వ షాప్‌కు 5, 30వ షాప్‌కు 4, జూపాడుబంగ్లా 31వ షాప్‌కు 47, మిడుతూరు 32వ షాపుకు 9, 33వ షాప్‌కు 9, పగిడ్యాల 34వ షాప్‌కు 6 దరఖాస్తులు వచ్చాయని సి.ఐ.తెలిపారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 7 గంటలకు దరఖాస్తులు చేసుకునే గడువు ముగుస్తుందని ఆయన తెలిపారు.



## వంటింట్లో మంటలు..
# దసరా వంటలు..!

- పండుగ వేళ సామాన్యుడిపై ధరల బాదుడు..
- ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలు..
- భారీగా పెరిగిన వంటింటి ఖర్చు..





దేశంలోని ప్రతి హిందువుడికి ఎంతో పవిత్రమైన పండుగ దసరా.. ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకుంటున్న ఈ దసరాపండుగకు సామాన్యుడు సంతోషంతో చేసుకోలేక సతమతమవు తున్నాడు.. దసరా పండుగకు వంటింట్లో చేసుకునే వంటలకు వంటింట్లో మంటలు చెలరేగుతున్నాయి.. పండుగ వేళ ధరల బాదుడే బాదుడు.. ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలు..వంటింట్లో సలసల కాగుతున్న నూనెలలతో ఈ దసరాకు సామాన్యుడు సతమతవుతున్నారు..

**కోసిగి, అక్టోబరు 10, ప్రభాతవార్త :**

**పెరిగిన ధరలు.. తగ్గుతున్న ఆనందాలు:**
పండుగ వచ్చిందంటే ఏ వస్తువు ధరలు తక్కువగా ఉన్నాయోనని వెతుక్కోవాల్సి వస్తుంది.. సామాన్య, పేద ప్రజలు పండుగ చేసుకోవాలంటేనే ఆసక్తి తగ్గిపోతోంది.. చేతిలో డబ్బు ఉన్నప్పుడే కదా పండుగ ఆనందం ఉండేది.. పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలు లీటర్‌కి రూ20లకు పైగానే పెరిగాయి..ఇక వేరుశనగ నూనె ఏకంగా రూ.160లు దాటేసింది.. రైస్‌బ్రాన్ ఆయిల్ సైతం రూ.120కి చేరింది.. కొబ్బరి నూనె ధర కూడా భారీగా పెరిగింది.. వంట నూనెలకు కేంద్రం దిగుమతి సుంకాన్ని పెంచడంతో దానిని బేస్ చేసుకుని కంపెనీలు భారీగా ధరలు పెంచేసాయనే ఆరోపణలున్నాయి.. ఒకప్పుడు వంద రూపాయలకేసంచి నిండా కూరగాయలు వచ్చేవి.. ఇవాళ పండుగ పూట రూ.500లు కూడా సరిపోవడం లేదు..చివరకు ఆకు కూరల ధరలుకూడా భగ్గుమంటునన్నాయి.. కొత్తిమీర కొండెక్కి కూర్చుంది.. 50 గ్రాములు రూ.25లు పలుకుతోంది..ఇక కోడిగుడ్డు రూ.7లు చేరింది..ఇక చికెన్ కిలో రూ.240కి చేరింది.. పొట్టేలు మాంసం కిలో రూ.750 నుండి 800 దాకా పలుకుతోంది.. ఈ ధరలువింటుంటే గుండెపోటు వచ్చే పరిస్థితి.. తినాలని ఉన్నా..నోరు కుట్టేసుకోవాల్సిన దుస్థితి ఉంది.. పప్పులదీ కూడా ఇదే దారికిలో కందిపప్పు రూ.180లు, కిలో పెసరప్పు రూ.200 దాటింది.. మినపప్పు రూ.160తో ఆకాశాన్ని అంటుతున్నాయి.. ప్రతి సంవత్సరం గడిచే కొద్ది పేదవారికి పండుగలు దూరం అవుతున్నాయి.. ప్రభుత్వాలు ధరలను నియంత్రించాల్సి అత్యవసరపరిస్థితి కల్పించాల్సి ఉంది..

**సామాన్యుడు బతకలేని స్థితి:**
పంచదార, బెల్లం ధరలు సగటున 20 శాతం వరకు అధికమయ్యాయి.. గోధుమపిండి, ఇడ్లీరవ్వ, ఉప్మారవ్వ, ఇతర సరుకులధరలు సగటున 30 శాతంపైనే పెరిగాయి.. టీ, కాఫీపొడుల ధరలు కిలోకు రూ.150 వరకు ఎగబాకాయి.. పచ్చజొన్నల ధరలుకిలో 90కి చేరాయి.. చిరు వ్యాపారులు తెచ్చే గేదే పాల ధర లీటరు రూ.90పైనే ఉంది..ఈ ధరల మంటతో సామాన్యుడు బతికే పరిస్థితి కనబడటం లేదు.. మరీ ఈ దసరా సగటు జీవికి భారంగా మారునుందా..

## మహాగౌరి అలంకారంలో అమ్మవారు..!

**: నందివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు**



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్10, ప్రభాతవార్త** దసర మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన గురువారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్టానాలు, పారాయణలు, సూర్యనమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాల జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేదపారాయణలు, కుమారి పూజలు జరిపించబడ్డాయి. అనంతరం రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్రపారాయణలు జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించబడ్డాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.



**కుమారిపూజ:** దసర మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయసు ఉన్న బాలికలను పూలు, పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది.కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**మహాగౌరి అలంకారంలో అమ్మవారు:**
ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.నవదుర్గ స్వరూపంలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి.నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది.ఈ దేవిని తెల్లని వస్త్రాలను ధరించి,చతుర్భుజాలను కలిగి ఉంటుంది. కుడివైపు పైభుజంలో త్రిశూలాన్ని,క్రింది భుజంలో అభయ హస్తాన్ని,ఎడమవైపు పై భుజంలో వరద ముద్రను,క్రింది భుజంలో డమురుకాన్ని కలిగి ఉంటుంది.మహాగౌరి తన పార్వతీరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయసాగింది.ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది.ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు.అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది.అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది.దసర మహోత్సవాల ఎనిమిదవ రోజున ఈదేవిని పూజిస్తారు.ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని,కష్టాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**నందివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**
ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా గురువారంనాడు నందివాహనసేవ జరిపించబడింది.ఈ వాహనసేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి,నందివాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.అనంతరం ఆలయ గంగధర మండపం నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో భాగంగా నాధస్వరం,కేరళ చండీ మేళం, కొమ్ముకోయ నృత్యం, ధయ్యం, (సంప్రదాయ నృత్యం) విళక్కు (సంప్రదాయ నృత్యం)స్వాగత నృత్యం, (సంప్రదాయనృత్యం), కోలాటం, రాజభటుల వేషాలు, జానపద పగటి వేషాల ప్రదర్శన,అశ్వ ప్రదర్శన, ఢమురుకం, చిడతలు,శంఖం,అమ్మవారి వేషం,తప్పెట చిందు,డోలు విన్యాసం,వీరభద్ర డోలుకుణిత కన్నడ జావద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి దంతులూరి పెద్దిరాజు దంపతులు, అధికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు, భక్తులు,అయా రకాల కళా బృందాలు, పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.

## వక్స్‌బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారు ఎంతటి వారైన ఉపేక్షించం

**నంద్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి** వైసిపి ప్రభుత్వ పాలకు యేదేచ్ఛగా వక్స్ భూములను నకిలీ పట్టాలు తయారు చేసుకుని కబ్జా చేశారని వారి చెరనుండి వక్స్‌భూలను రక్షించి వారు ఎంతటివారైన ఉపేక్షించమనిఒ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. నంద్యాల నియోజక వర్గంలో వక్స్ బోర్డు భూముల అన్యాక్రాంతముపై యస్‌పితో కలిసి భూమునలు పరిశీలించారు. వక్ష్ అంటే అల్లాహ్‌కు చెందిన సామిందారులు,నవాబులు సంపన్నుల తమ విలువైన అస్తులలో కొంత బాగాన్ని ముస్లీం ప్రజల సంక్షేమం కొరకు వాక్ష్ కొరకు దానము చేయడము జరిగింది వక్ష్ చేసిన భూములను అమ్మడానికి కొనడానికి వీలులేదు కేవలము వీటి నుండి వచ్చే బాడుగలు మరియు కౌలు మాత్రమేతీసుకుని ముస్లీం సమాజం యొక్క సంక్షేమం కొరకు ఉపయోగించుకోవాలన్నారు. వక్స భూములను ఎవరు అమ్మిన ఎవరు కొనిన ఇద్దరు నేరస్తులే వారికి వాక్ష్, పరిరక్షణఅ చట్టం ప్రకారము శిక్షర్హులు ఈ చట్టం అమలులో ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల రూపాయల విలువైన వేలాది ఎకరాల వక్స్ భూములను కబ్జా కు గురియ్యాయి వీటిని పరిరక్షబాధ్యత ప్రభుత్వం కాని గతీ ప్రభుత్వం వాటిని గాలిక వదలి వేసిందిన ఈ ప్రభుత్వంలో వాటిని పరిరక్షించి కబ్జా. చేసిన వారు ఎంతటి వారైన వదిలి వేసే ప్రసక్తి లేదని చెప్పారు.



## వైసిపి నుండి బిజెపిలోకి చేరిక..

**ఆదోని, అక్టోబరు 10, ప్రభాతవార్త** మండల పరిధిలోని చిన్నహరివాణం గ్రామం నుండి 10కుటుంబాలు వైసిపి నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. గురువారం బిజెపి మండల అధ్యక్షులు వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షులు రంగనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్థసారథి సమక్షంలో పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఉరుకుంద, వీరేష్, మహదేవ, ఆంజనేయ, అయ్యప్ప, చిన్నగాదిలింగ, ఉసేనప్ప, నాగరాజు, వీరేష్, తిమ్మయ్య, యంకప్పలు మాట్లాడుతూ బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో ఆదోని నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాగు నీటి వినియోదారుల సంఘాల ఎన్నికలకు.. సమాయత్తం కండి

**నంద్యాల,అక్టోబరు 10,ప్రభాతవార్తవార్తప్రతినిది** జిల్లా సాగు నీటి వినయోదారుల సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్ని మండలా,తహశీలుదారులు ఇరిగేషన్ అదికారులను అదేశించారు.గురువారు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారాసాగు నీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష సమాఈవేషము నిర్వహించారు. జేసి విష్ణుచరణ్, అర్డిఓ మల్లికార్జునరెడ్డి ఇరిగేషన్ ఎస్‌ఈ సుబ్బరాయుడు కెసి కెనాల్ ఈఈ ప్రకాశ్‌రెడ్డి మైనరు ఇరిగేషన్‌ఈఈ రఘునాదరెడ్డి ఎస్సాఅర్‌బిసి ఎస్‌ఈ వరప్రసాదు తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 16 నుండి జిల్లాఓ సాగు నీటి వినయోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యములో స్థిరీకరించిన అయకట్టుదారుల ఓటర్ల జాబితా సిద్దం చేసుకోవాలని మండల తహశీలు దారులను ఇరిగేషన్ అధికారులను అదేశించారు. తెలుగు గంగ ప్రాజుక్టు కింద 18మండలాల్లో స్థిరీకరించిన అయకట్ట 151592 ఎకరాలు సంబందించి 47సాగు నీటి వినయోగదారుల సంఘాలు ఎస్‌అర్‌బిసి కింద 9మండలాలల్లో స్థిరీకరించిన 50సాగు నీటి సంఘాలు మైనరు ఇరిగేషన్ చెరువులకింద 18 మండలాల్లో స్థిరీకరించిన 105 సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకు సంబందించిన స్థిరీకరించిన అయకట్ట బట్టి ప్రాదేశిక నియోజక వర్గాల వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈనెల 16 న షెడ్యూల్ వెలువడనున్న పేపథ్యములో ఈమేరకు ప్రాజెక్టుల వారిగా సంఘాల ఓటర్ల జాబితా సిద్దం చేసుకోవాలని కలెక్టరు సూచించారు. ఒక్కొక్క సాగు నీటి సంఘం నుండి 6నుండి 8మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందని ఎన్నికైన సాగు నీటి సంఘాల సభ్యులు ప్రసిడెంట్ వైస్ ప్రసిడెంట్‌ను ఎన్నుకుంటారని చెప్పారు. ఇందుకు సంబందించి డిఅర్‌ఓ ఎ.పద్మజ, ఇరిగేషన్ ఎస్‌ఈ వరప్రసాదు నోడల అదికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు ఎన్నికల నిర్వహనకు సంబందించిమాస్టర్ ట్రైనర్లుగా డోన్ అర్డిఓ మహేశ్వరరెడ్డి ఎఈఈ విజయ్‌కుమారును నియమించినట్టు కల్కెరు చెప్పారు.



## భూస్వామికి బాధలు ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మండలకేంద్రమైన మిదుతూరులో వెలసిన చారిత్రాత్మక దేవాలయం అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి విశిష్ఠ చరిత్ర ఉంది. కలియుగ అరంభంలో 108 శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాల నిర్మాణాలు జరిగాయి. దీనికి కారణం వ్యాసుడి కుమారుడు సుకుమహర్షి శాప విముక్తి కోసం ఏడు రోజుల భాగవతం చెబుతాడు. అనంతరం నాగులకు అధిపతి అయిన తక్షుడు బ్రహ్మ వేషంలో వెళ్లి పరిష్యత్ మహారాజుకు కాటు వేయగా, అయన మరణిస్తాడు. దీంతో సర్పయాగ ప్రక్షాళన కోసం జనమేజయ మహారాజు ద్వాపరాంతం కలియుగ అరంభంలో 108 శ్రీ లక్ష్మీ చెన్నకేవశస్వామి దేవాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. విజయనగర మహారాజుల కాలంలో జీర్ణోద్ధరణ జరిగి నిత్యపూజ కార్యక్రమాలు మొదలయ్యాయి. దీంతో కాలక్రమేణ మిదుతూరు శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం సుప్రసిద్ధ అధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి పొందింది. ఇంతటి విశిష్టమైనటువంటి చరిత్ర కలిగిన దేవాలయానికి 110 ఎకరాల మాన్యం వేలంపాట ద్వారా లక్షల్లో అదాయం వస్తుంది. దేవదేవుడికి సేవ చేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక మాన్యం ఉంది. అయకట్లు ఉన్నారు. దేవాలయం పరిశుభ్రం చేసే వారికి, ఉత్సవ మూర్తుల పల్లకి మోసే వారికి, రజకులకు, నాయిబ్రాహ్మణులకు, బలి జంతువుల కోసం, దూదేకుల వారికి, మామిడాకులు తెచ్చే వారికి, నూనె మాన్యం అంటూ రథానికి తెడ్లు వేసే వారికి, ఇలా ప్రతి ఒక్కరికి మాన్యాల ఏర్పాటు ఉంది. కానీ ఇన్ని ప్రత్యేకతలు ఉన్నా దేవాలయ అవరణ దిబ్బను తలపిస్తుంది. ఎక్కడ చూసినా చెత్తా చెదారం గడ్డి పెరిగి పశువులకు పాకగా మారింది. శిథిలావస్థకు చేరిన దేవాలయంలా కన్పిస్తుంది. ఇంతటి విశిష్టత లేని దేవాలయానికి గాలిగోపురం లేని లోటు ఉండేది. అయితే దాతల విరాళాల సేకరణతో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి గాలి గోపురం నిర్మాణానికై దాదాపు రూ.కోటి,52లక్షలు శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరయ్యాయి. గాలిగోపురం నిర్మాణం కూడా ఇపుడు పూర్తి అయ్యింది. బయట నుంచి దేవాలయం చూస్తే అకర్షణీయమని బొమ్మలతో గాలిగోపుర నిర్మాణం కనబడుతూ ఎంతో అద్భుతంగా కనువిందు చేస్తుంది. కానీ గాలిగోపురం దాటి రెండు అడుగులు దేవాలయం అవరణలో వేయగానే భక్తులు అ పరిసర ప్రాంతాన్ని చూసి ఉలిక్కి పడే పరిస్థితి నెలకొంది. దేవాలయ అవరణ ప్రాంతం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. దేవాలయానికి ధర్మకర్త, ఎండోమెంట్ అధికారి లేకపోవడం వల్ల దేవాలయానికి ఈ పరిస్థితి దాపురించింది. కేవలం తిరుణాల సందర్భంగా అ రెండు రోజులు దేవాలయానికి సున్నం కొట్టి కలర్ బల్బులతో జిగేల్ మన్పిస్తారేగానీ, తరువాత దేవాలయ అలనాపాలనా చూసేవారు కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పర్మినెంట్ ఈఓ నియామకం చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం కూడా స్పందించి దేవాలయ ధర్మకర్త నియామకం వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం..!

**– టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి,గుంతకల్ మైనార్టీ అబ్జర్వర్ గద్ద ఫకృద్దీన్**

**ఆదోని,అక్టోబరు 10,ప్రభాతవార్త**



రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి,గుంతకల్ మైనార్టీ అబ్జర్వర్ గద్ద ఫకృద్దీన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,కేంద్ర మంత్రులు నిర్మల సీతారాం,నితిన్ కట్కరి,పివీష్ గోయింగ్,హర్దిప్ సింగ్ పూరిలతో చర్చించడంతో నిధులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. విశాఖ ఉక్కుకి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారని, పోలవరం తొలి దశకు రూ.12,500ల కోట్లకు ఆమోదం,తొలిదశ రెండేళ్లలో పూర్తి చేసేందుకు శ్రీకారం, అమరావతి, హైదరాబాద్,బెంగళూరు,చెన్నైల మధ్య బుల్లెట్ ట్రైన్‌ను కేంద్రం ప్రతిపాదించి 2026నాటికి పనులు ప్రారంభించనుందన్నారు. రాజధాని నిర్మాణానికి తొలి దశ కింద రూ.15వేల కోట్ల సాయం ఇచ్చిన కేంద్రం డిసెంబరు నుంచి రహదారులు,భవనాల పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రూ.85వేల కోట్ల బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు,రామాయపట్నం వద్ద భూమి కేటాయింపు,డిసెంబరులో రైల్వే జోన్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రూ.55వేలకోట్ల విలువైన రహదారుల నిర్మాణం రెండున్నరేళ్లలోపు పూర్తి చేస్తామని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ హామీ,రాష్ట్రంలో రూ.75వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులు మ్యాచింగ్ గ్రాంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులతో సహకారం,జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.60వేల కోట్లతో ఇంటింటికి తాగునీరు,భోగాపురంలోనే పౌరవిమానయాన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రం ముందు ప్రతిపాదన ఉన్నట్లు తెలియజేశారు.

**యువతకు శుభవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల టాటా గ్రూప్ చైర్మన్ నట్రాజన్ చంద్రశేఖర్‌ని ముంబైలో కలవడం జరిగిందని తెలిపారు. టాటా కంపెనీ నుండి 10వేల జాబ్స్ గురించి మాట్లాడడం జరిగిందని ఇందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. దీంతో యువతకు ఈ విషయం ప్రత్యేక శుభవార్త అని ఇది హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కెజీబివిలో ఔట్‌సోర్సింగ్ నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**తుగ్గలి,అక్టోబరు 10,ప్రభాతవార్త :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ నాన్‌టీచింగ్ పోస్టులకు ఆసక్తి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తుగ్గలిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్(1),అసిస్టెంట్ కుక్(1),వాచ్‌మెన్(1) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు



**ఆదోని,అక్టోబరు 10,ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిసి వెంకటేశ్వర్లు గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిసి వెంకటేశ్వర్లు ఒక పూలమొక్కను అందచేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

## పెరిగిన ధరలపై గడ్డి తింటూ సిపిఎం నిరసన




**నందికొట్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని సామాన్యమానవుడు ఏమికొని తినే పరిస్థితులు లేవని గడ్డి తింటూ సిపిఎం,ప్రజా సంఘాఆల నాయకులు నిరసన తెలిపారు. గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వరరావు,పక్కీర్‌సాహెబ్, గోపాలక్రిష్ణ మాట్లాడుతు దసరా, దీపావళీ పండుగ వేళలో ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై ధర బారాలు మోపుతూ ఉన్నాయని వారు విమర్శించారు. కూటమి ప్రభుత్వం నూతన మద్యం షాపులపై చూపుతున్న శ్రద్ధ పెరుగుతున్న నిత్యావసర ధరలపై చూపడంలేదని, కావున ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి అన్ని చౌక డిపోలలో పేదలకు అన్ని రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని అలాగే పెరిగిన నిత్యావసర ధరలను కట్టడి చేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్యాగరాజు, సుబ్బయ్య, డి.బాబు, చాంద్‌బాషా, మధులత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఏపిఎంకు ఘనసన్మానం

**మంత్రాలయం,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** మంత్రాలయం మండల ఏపిఎంగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న జయశ్రీకి గురువారం ఘనసన్మానంజరిగింది.వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా జయశ్రీని నాయకులు,ఐకెపిసిబ్బంది దుశ్శాలువా,మెమెంటోతో సత్కరించారు.అనంతరం ఐకెపిలో ఆమెచేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల నూతన ఏపిఎం రాజశేఖర్,సిసిలు బసవరాజు,రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## మధు హాస్పటల్ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**– టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేషగిరి**

**హోళగుంద, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక బస్టాండ్, కన్నడ మీడియం ఎంపిపి స్కూల్‌లో నిర్వహించిన మధు హాస్పటల్ ఉచిత వైద్యశిబిరానికి అలాగే ఎన్టీఆర్ సేవాసమితి సహకారంతో నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చిందని టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, టీడీపీ సీనియర్ నాయకులు దుర్గప్ప, మల్లికార్జున, బి.కె.వీరేష్, యువనాయకుడు ఖాదర్ బాషాలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశిబిరంలో మధు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.మనోజ్‌కుమార్‌రెడ్డి సూచనతో గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ ఎం.డి చే దాదాపు 90 మంది గుండెకు సంబంధించిన సమస్యలకు ఉచిత చికిత్స, మందులను ఈసీజీ స్కానింగ్ న్విరహించారన్నారు. అంతేకాకుండా గుండెకు సంబంధించిన జబ్బులకు మెరుగైన చికిత్స కోసం అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత చికిత్సలు, ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మారుమూల ప్రాంతమైన హోళగుందలో రోజు రోజుకు జనాభా మరింత పెరుగుతున్న తరుణంలో ప్రజల ఆరోగ్య రీత్యా మెరుగైన చికిత్స, సురక్షితం కోసం పట్టణాలకు వెళ్లవలసిన పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో మధు హాస్పటల్ ఉచిత వైద్యశిబిరం పేద ప్రజలకు, రైతులకు ఎంతో ప్రయోజకరమని వైద్యశిబిర నిర్వాహకులకు, సిబ్బందికి అలాగే మధు ఆసుపత్రి వారికి, అలాగే ఎన్టీఆర్ సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నూరాని మజీద్ పండితులు హాఫీజ్ మహమ్మద్, కబీర్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిసాసురమర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**– పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్న భక్తులు**

**ఆదోనిలీగల్, అక్టోబర్10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిమాత శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా గురువారం మహిసాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘంఅధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వను దసరా శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## హ్యుడాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ అఫరింగ్ పేరుతో విక్రయాలు

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

ఈనెల 15న పెరెన్నిక గల సంస్థ అయిన హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ అఫరింగ్ పేరుతో షేర్లను ప్రత్యేక పబ్లిక్ అఫర్ పేరుతో విక్రయాలు ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ రూ.10 ముఖ విలువ చేసే ఒక్కో షేర్ ను రూ.1,865 నుండి రూ.1960 వరకు ధర శ్రేణి యాంకర్ ఇన్వెస్టర్ బిల్డింగ్ ఈనెల 14న ఉంటుందన్నారు. బిడ్/అఫర్ ప్రారంభ తేది ఈనెల 15గా పేర్కొన్నారు. కనీసం 7 ఈక్విటీ షేర్లకు, అపై 7 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. క్రిసిల్ నివేదిక ప్రకారం సివై 2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాల ప్రకారం తమ సంస్థ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఓఈఎం ఉన్న హ్యుండాయ్ మోటార్ లిమిటెడ్ భాగంగా ఉందన్నారు. కంపెనీ యొక్క షేర్లు బిఎస్ఈ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ అఫ్ ఇండియా లిమిటెడ్, స్టాక్ ఎక్స్చేంజ్ లిస్టులో చేర్చడం జరుగుతుందని తెలిపారు. కోటక్ మహీంద్ర క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జెపి మోర్గాన్ ఇండియా ప్రైవేట్ టిమిటెడ్, మోర్గాన్ స్టోన్లీ ఇండియా ప్రైవేట్ టిమిటెడ్ ఈ అఫర్లకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## మహాగౌరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి



**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిదవ రోజైన గురువారం అమ్మవారిని ప్రాత:కాలం నందు మేల్కొపుచేసి అభిషేకం, నిత్యార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యాగశాల నందు ఆలయ వేదపండితులు పవన్ కుమార్ శర్మ, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్‌శర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో ఆవాహిత దేవత పూజలు, చండీపారాయణం మరియు విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషన్ జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లతో మానసిక ఒత్తిడి దూరం

**– డాక్టర్ శివశంకరుడు**



**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు ఆరోగ్యకరమైన అలవాట్లతో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండవచ్చని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సి.హెచ్.శివశంకరుడు అన్నారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బనగానపల్లె సచివాలయం 5 నందు రాములవారి గుడి దగ్గర మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ శివశంకరుడు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు కుటుంబ కలహాల వల్లగాని, ఆర్థిక ఇబ్బందుల వల్లగాని యువత దురలవాట్లకు గురై ఆత్మహత్యలు మరియు పురుగుల మందు తాగడం, ఉరివేసుకోవడం, నీటిలో దూకడం ఇలా చాలా మంది మరణాలకు గురవుతున్నరన్నారు. కావునా జీవితమనేది దేవుడు ఇచ్చిన ఒక వరమని ప్రతిఒక్కరు కూడా తమ జీవితాన్ని రోజువారి సమయంలో విరామం మరియు విశ్రాంతి అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుని క్రమం తప్పకుండా వ్యాయమం చేయడం వల్ల మానసిక ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలన్నారు. పొగతాడం, మద్యపానం సేవించడం ఏదైనా చేసే వృత్తిలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు కూడా మంచి అలవాట్లను అలవర్చుకుని ప్రతిఒక్కరు పాటించి అనుసరించాలని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ జి.సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఏఎన్ఎం గ్రేషమ్మ మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంతో దర్శనమిచ్చన అమ్మవారు



**కొడుమూరు,అక్టోబర్ 10, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో దసర శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా సాగుతున్నాయి. పట్టణంలో పలు చోట్ల వెలసిన అమ్మవార్ల దేవాలయాలల్లో శరన్నరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదిరోజుల పాటు జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలల్లో ప్రతి రోజు అమ్మవార్లను ప్రత్యేక అలంకార్లతో రూపుదిద్దుకున్న అమ్మవారిని భక్తులు దర్శనిమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా వచ్చి అమ్మవార్ల సన్నిధిల్లో ప్రత్యేక పూజలు చేస్తూ అమ్మవారి భక్తిని చాటుకుంటున్నారు. ఇందులో భాగంగా గురువార ం పట్టణ హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలాంభ దేవి అమ్మవారి సన్నిధిలో భక్తులకు దుర్గాదేవి అలంకారంతో దర్శనిమిచ్చారు. ఈ ఉత్సవ వేడుకలు పట్టణంలోని ప్రజలు భారీగా తరలొచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ జరుగుతున్న శరన్న రాత్రుల ఉత్సవాలకు ప్రతి రోజు భక్తుల నిర్వహణలతో ఉత్సవాలను నిర్వహిస్తూ అమ్మవారి భక్తిని చాటుకుంటున్నారు. నేడు జరిగిన ఉత్సవంలో పట్టణంలోని వస్త్ర దుఖాణ వ్యాపారులు పిక్కిలి మాదన్న కుమారులు బి.వెంకటేశ్వర్లు కుటుంబం,గూడూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన బంగారు వ్యాపారి గోవిందరెడ్డి కుమారులు రఘునాథ్‌రెడ్డిల కుటుంబాల వారి నేతృత్వంలో దేవి ఉత్సవాలను నిర్వహిస్తూ అమ్మవార్లకు ఆలయ కమిటి నిర్వాహుకులతో కలిసి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాగిన అమ్మవారి పల్లకిసేవను భక్తి శ్రద్ధలతో అమ్మవారిని స్మరించుకూంటు అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జిల్లా 105 మద్యం షాపులకు 1627 దరకాస్తులు

**– ఎక్సైజ్ సూపర్డెంట్**

**నంద్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ప్రకారము పాత పద్ధతికి స్వస్తి పలికి నూతన విదానము అమలు చేస యడము వాటికి టెండర్లు అహ్వానించగా గురువారు సాయంత్రము వరకు 105కు గాను 1627 దరఖాస్తులు అందాయని నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమారు చెప్పారు గురువారం నంద్యాలలో అయన ప్రభాతవార్త ప్రతినిదితో మాట్లాడుతూ ప్రభుత్వ పాత మద్యం పాలసీని రద్దు చేసి నూతన విదానము ప్రవేశపెట్టిందన్నారు.దీనికి ప్రకారము టెండరు వేయాడానిక ప్రతి ఒక్కరిక అవకాశము కల్పించారని చెప్పారు.జనాబా ప్రకారము టెండరు రుసుము ఏర్పాటు చేశారని చెప్పారు. మినము రూ 2లక్షలు టెండరు దారుడు దరఖాస్తు రుసము చెల్లించిదరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జిల్లాకు 105లో బాగంగా నంద్లాయ ఎక్సైజ్ పరిదిలో అత్యదికంగా 24 షాపులకు 584 మంది టెండరు దాఖలు చేశారన్నారు. డోన్ పరిదిలో 16షాపులకు గాను 251 మంది టెండరు దాఖలు చేవారని అత్మకూరులో 13షాపులకుగాను 164మంది టెండరు, నందికొట్కూరు పరిదిలో 10షాపులకు గాను 120మంది కోవెలకుంట్ల పరిదిలో 11షాపులకు గాను 110 మంది టెండరుదారులు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు నేటి రాత్రి 7గంటల వరకు సమయం ఉందని ఎవరైన టెండరు రుసుము చెల్లించి నిర్బయంగా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.

## వాల్మీకి మహర్షి జయంతిని విజయవంతం చేద్దాం

**హోళగుంద, అక్టోబర్10, ప్రభాతవార్త:** ఈనెల 17వ తేదిన జరిగే వాల్మీకి మహర్షి జయంతిని విజయవంతం చేద్దామని వాల్మీకి నాయకులు సింధువలం కృష్ణయ్య, తోక వెంకటేష్, లక్ష్మన్న, బకాడి చంద్ర, తుంబళం సిద్దప్ప, పెద్దహ్యాటా శ్రీరంగ, తిక్కస్వామి, రారవి సిద్దు, గోవిందు, తిక్కప్ప, రమేష్, వెంకటేష్, కృష్ణ, వెంకి, మర్రిస్వామిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హోళగుందలోని స్థానిక వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి యువనాయకులు మాట్లాడుతూ రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి ఈనెల 17వ తేదిన ప్రతి గ్రామంలో నిర్వహించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరు కలిసికట్టుగా కలిసిమెలసి వాల్మీకి మహర్షి జయంతిని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి



**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారిని ప్రాత:కాలం నందే మేల్కొపి ప్రాత:కాల అర్చన, అభిషేకాధి విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారిని మహిషాసురమర్ధిని అలంకారంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అమ్మవారికి వేదపారాణయం, కుంకుమార్చన, లలిత పారాయణం, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి అలంకరణతో అమ్మవారు

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**



శ్రీభరతమాత దేవాలయం నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ కర్నూలు నందు 8వ రోజు శ్రీదుర్గా అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కార్యక్రమాలు ప్రాతకాల పూజ, నవావరణ యంత్ర బలి, సప్తశతి పారాయణం, నవగ్రహ హోమం, మహా మంగళహారతి. సాయంత్రం ప్రదోషకాల పూజ, నవావరణ యంత్ర అర్చన, దుర్గ సహస్ర నామార్చన, వేద స్వస్తి, మహా మంగళ హారతిలతో భక్తులు పాల్గొన్నారు.

## ఏపీవోగా బాధ్యతలు చేపట్టిన రేష్మా



**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రేష్మా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీవో హరికృష్ణ కొత్తపల్లె మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అలాగే కొత్తపల్లె మండలంలో పనిచేస్తున్న రేష్మాను బనగానపల్లెకు బదిలీ చేశారు. ఈ మేరకు స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంపిడివో రమణ సహకారంతో మండలంలో ఉపాధి కూలీలకు ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు కల్పిస్తామన్నారు. అలాగే మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద అర్హులైన కూలీలకు పనులు కల్పించి సకాలంలో వేతనాలు అందేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా ఉపాధి పనుల్లో ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

## దుర్గాదేవి అలంకారంలో శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు

**వెల్దుర్తి,అక్టోబర్10,ప్రభాతవార్త**



స్థానిక అమ్మవారిశాలలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆర్యవైశ్యసంఘం, కార్యవర్గసభ్యులతో కలిసి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈనెల 3 నుంచి 13వరకు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి)అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సముద్రాల శ్రీరాములు(ఆడిటర్),అత్తులూరి సుబ్రహ్మణ్యం, సన్స్(గణేష్‌ట్రేడర్స్)అర్చనసేవాభక్తులుగా ఉండి కుటుంబసమేతంగా అమ్మవారికి అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు అత్తులూరి సుబ్రహ్మణ్యం,సన్స్ విందునుఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర, ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఎన్.వి.ఎస్.నూకల వెంకటేష్, ఐడియా శివ,సంపత్,శ్రీధర్,కొత్రాకాంత్,గోల్డ్‌శేషు,కార్తిక్,సంతోష్,అమ్మవారిశాల శీను పాల్గొన్నారు.

**–దుర్గాదేవిగా భువనగాయత్రిదేవి...**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని కర్నూలురోడ్‌లో జాతీయరహదారి ప్రక్కన వెలసిన శ్రీ భువనగాయత్రి మాత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రుల సందర్భంగా అర్చకులు బాల క్రిష్ణస్వామి అర్చకత్వమున అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భువనగాయత్రి శక్తిపీఠం ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్‌రెడ్డి,లక్ష్మీసరోజ,రాము ఆచారి,జగదీష్,రమణాచారి, హరిసింహానాయుడు,రమణాచలం,హరినాథ్,ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపు నిర్బయంగా దరఖాస్తు చేసుకోండి

**: కోవెలకుంట్ల సర్కిల్‌లో 11 మద్యం షాపులు కేటాయింపు**



**కోవెలకుంట్ల, అక్టోబరు 10,ప్రభాతవార్త :** నూతన మద్యం పాలసీ ప్రకారము మద్యం షాపులకు టెండర్లు అహ్వానించడము జరిగిందని సిఐ టర్కి భాష చెప్పారు. గురువారము అయన వార్తతో మాట్లాడుతూ కోవెలకుంట్ల సర్కిల్ కింద నాల్గు మండలాలు ఉన్నాయని ఇందులో కోవెలకుంట్ల ఉయ్యాలవాడ, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజాలమ ఉన్నాయని చెప్పారు. ఇందులో 11 షాపులు కేటాయించారు. వాటిని కొరకు నేటి సాయంత్రము 5గంటల వరకు గడువు ఉందని ఎవరైన నిర్బయముగా టెండరు వేయవచ్చునని చెప్పారు. ఒక్కొక్క షాపు రూ 2లక్షల వరకు టెండరు రుసుం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. 2024 నూతన మద్యం పాలసీ ప్రవేషపెట్టారు. కోవెలకుంట్ల మండలానిక 5, సంజామల మండలానికి 5 , దొర్నిపాడు 1, ఉయ్యాలవాడకు1 కేటాయించారు. దరఖాస్తుదారులు అన్‌లైన్‌గానిఅఫ్‌లైన్ గాని దరఖాస్తు చేసుకోవచ్చుఅన్నారు. ఈ నెల 11 తేది సాయంత్ర 7గంటలకు వరకు చేసుకోవచ్చు 14వ తేది లక్కి డిప్ తీయడము జరుగుతుంది. లక్కి డిప్ తగిలిన వారు సొమ్ముచెల్లించి లైసన్సు పొందాలని చెప్పారు. టెండరు దారులు మండలంలో ఎక్కడైన షాపును పెట్టుకోవచ్చన్నారు.డిప్ తగిలిన వారు రుసము చెల్లించి 16 తేది నుండి షాపును ప్రారంబించుకోచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో యస్ఐ ప్రవీణ్‌కుమారు నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన బాలుడు..

**మిడుతూరు, అక్టోబర్10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో మూడు సంవత్సరాల వయస్సు గల వరుణ్ అనే బాలుడు పాముకాటుకు గురై పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గూదురుకు చెందిన రవికుమార్, సులోచన దంపతుల కుమారుడు వరుణ్‌తో కలిసి మిడుతూరులోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. అయితే అప్పటివరకు ఆటలాడుకుంటున్న పిల్లవాడు ఏడుస్తూ పెద్దల వద్దకు రావడంతో పరిస్థితి గమనించగా కుడి కాలుకు పాముకాటుకు గురైనట్లు గుర్తించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంటనే డాక్టర్లు తిరుపతి, భరత్, శారద, సాయి సుధ, నర్సింగ్ అధికారి ముర్తుజావలిలు బాలునికి పాముకాటుకు విరుగుడు చికిత్స చేశారు. అయితే పరిస్థితి మరింత విషమించకుండా మెరుగైన వైద్యం కోసం బాలుడిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. వైద్య సిబ్బంది శ్యామల, సుబేదా, సూర్యం, అనురాధలు ఉన్నారు.

## పోక్సో చట్టం కింద కేసు నమోదు

**వెలుగోడు, అక్టోబర్ 10, ప్రభాతవార్తః** వెలుగోడు మండల పరిధిలోని బోయరేవుల గ్రామానికి చెందిన యువకుడిపై (15 సంవత్సరాల) పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపారు. ఈనెల 1వ తేది అదేగ్రామానికి చెందిన అరేళ్ళ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడినట్లు చిన్నారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. వైద్య పరీక్షల నిమిత్తం చిన్నారిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ముద్దాయిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దేవనకొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌లో 2010పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఒక చోటుకు చేరుకుని క్షేమ, ఆప్యాయత,అనురాగాలు పంచుకున్నారు. పదో తరగతిలో పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఉచ్చీరప్ప, అంకమరావ్, పరమేశ్వరప్ప,దివ్యవాణి, రంగన్న, సోమన్న,కాశీనాథ్, నెట్టెకల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనాగమ్మ దేవాలయానికి వెండి బహుకరణ

**దేవనకొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వీరనాగమ్మ దేవాలయానికి దేవనకొండ గ్రామానికి చెందిన ఒక భక్తుడు వీరనాగమ్మ అమ్మవారికి మొక్కు కోరుకోవడంతో మొక్కుబడి నెరవేర్చడంతో 13తులాల వెండి వడ్డనంని ఆలయ నిర్వాహకులు ఎం వేణు మహారాజ్‌కు అందచేశాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాల కార్యక్రమం చేపట్టారు.

# వరిలో సుడిదోమ నివారణకు చర్యలు చేపట్టాలి : ఏవో పవన్ కుమార్

**వెలుగోడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని మాధవరం, మోత్కూరు, బోయరేవుల గ్రామాల్లో సాగుచేసిన వరి పంటను గురువారం ఏఓ పవన్‌కుమార్ పరిశీలించి వరిలో సుడిదోమ ఉందని తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం చాల ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల వల్ల వరి సాగుచేసే పైర్లలో చీడ పీడలు ఆశించే అవకాశం ఉంది. చాలచోట్ల వరిపైర్లు చిరు పొట్ట దశ నుంచి పాలుపోసుకునే దశలో ఉన్నాయి. ఈదశ నుండే దోమ ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని దీన్ని దృష్టిలో వుంచుకొని మందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వరిపంటను సుడిదోమ నుండి రక్షించుకోవచ్చని ఏఓ తెలిపారు. సుడిదోమలు వరి దుబ్బుల మొదళ్ళన ఆశించి నష్టపరుస్తాయి. దీంతో మొక్కలు గిడసబారి పోషకాలు అందక పసుపురంగుకు మారి సుడులు సుడులుగా ఎండిపోతుందని వీటి ఉధృతి అధికంగా ఉన్నప్పుడు వరి కంకి వరకు కూడ ఆశించి నష్టాన్ని కలుగచేస్తాయని తెలిపారు. సుడిదోమలు ఆకులపై విసర్జించే తెనేలాంటి జిగురు పదార్థం వల్ల మసి తెగులు సోకుతుంది సుడిదోమలు గ్రాసిస్టంట్ వంటి వైరస్ తెగుళ్ల కూడ వ్యాపి చెస్తాయని రైతులకు తెలియజేశారు.



**– నివారణ చర్యలు :** ప్రధాన పొలంలో ప్రతి 2 మీటర్లకు 20 సెంటి మీటర్ల కాలిబాటలు తీయాలి. నత్రజని ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో విడతలవారిగా వివిధ దశల్లో వేయాలి. చిరుపొట్ట దశ నుంచి పూత దశలో ఉన్న వరిపైరును ఆశించిన దోమ నివారణకు గాను బుఫ్రోఫిజిన్ 1.6 మి.లీ, లేదా ఎసిఫెట్ 1.5 గ్రా.లేదాఇథోపెన్ ప్రాక్స్ 2.0 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ ఫ్లస్ ఎథిప్రోల్ 0.25 గ్రా.లేదా ట్రిప్లూమేజాపైరి 0.5 మి.లీ. లేదా పైమోట్రిజిన్ 0.5 గ్రా.లేదా డైనోటీఫ్యురాన్ 0.4గ్రా. ఒకలీటరు నీటికి కలుపుకొని మొక్కల మొదళ్ళ భాగంలో మందుపడేలా స్ప్రేచేయాలని ఏఓ కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది నాగలింగం, రైతులు శివశంకర్‌రెడ్డి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పూర్తికై ప్రభుత్వం చొరవ చూపాలి

**దేవనకొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త**

జిల్లాలో నిరాధారణకు గురైన సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా నాయకులు వీరశేఖర్‌లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభను కె పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయం దగ్గర ఉన్న అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కా మ్రేడ్ శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువుకు నిలయమైన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని గత ప్రభుత్వంలో నిరాధారణకు గురైన సాగునీటి ప్రాజెక్టులు సత్వర పూర్తికై కృషి చేయాలని కోరారు. హంద్రీనీవా మొదటి దశ పూర్తి, విస్తరణ పనులు, గురు రాఘవేంద్ర, వేదావతి, గుండ్రేవుల, తుంగభద్రపై సమాంతర కుడి కాలువ వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రైతుల శ్రేయస్సు ప్రజాశ్రేయస్సు అని వారికి మౌలిక సదుపాయాలు సమకూర్చడంలో ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ శాఖ మహాసభల్లో తెర్నేకల్ గ్రామ కార్యదర్శిగా మహబూబ్‌భాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బజారి, కెపి రాముడు, లక్ష్మిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రవి, లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం



**చాగలమర్రి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** స్తానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 53వ సీనియర్ మ్యాన్ హ్యాండ్ బాల్ పోటీలను మేజర్ గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ మొహమ్మద్ సోహెల్, చక్రం బీడి అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్, ఉమర్ జ్యువెలర్స్ అధినేత కిజర్, హెచ్.ఎం.కోటయ్య లు గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గెలుపు ఓటమిలు సహజమని క్రీడలను పై స్థాయికి తీసుకెళ్ళేందుకు ఉపయోగించుకోవాలన్నారు.. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతు రెండు రోజులు జరిగే ఈ క్రీడల్లోల వివిధ జిల్లాల నుండి 18 జట్లు పాల్గొన్నాయని, మెరుగైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రం తరుపున త్వరలోనే హర్యానాలో జరిగే జాతీయస్థాయి సీనియర్ మేన్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి మహబూబ్‌బాషా, సంఘం ప్రతినిధులు దాదాపీర్, షేక్‌షావలి, మహబూబ్‌బాషా, జంషీర్, అబుబకర్, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు వార్డు సభ్యుడు పెయింటర్ రఫీ, వార్డు సభ్యులు భురానుద్దీన్, షరీప్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ముల్లాఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపు తప్పి మహిళా మృతి

**కొత్తపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి మహిళా మృతిచెందిన సంఘటన మండలంలోని కొత్తమాడుగు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ కేశవ తెలిపిన వివరాల మేరకు పాములపాడు గ్రామానికి చెందిన బొజ్జ రామేశ్వరి (45) సాయిబాబా అనే భార్యభర్తలిద్దరు ద్విచక్రవాహనంపై కొత్తపల్లి మండలంలోని బట్టువారిపల్లె గ్రామసమీపంలోని ఉన్న వారి పొలాలను చూసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో కొత్తమాడుగుల మామిడితోట సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి ద్విచక్రవాహనంపై వెనకాల కూర్చున్న రామేశ్వరి తలకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కేశవ తెలిపారు.



# మానసిక వికలాంగులు కూడ సమాజంలో మిగతావారిలా జీవించే హక్కు కలదు

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మానసిక వికలాంగులు కూడ సమాజంలో మిగతా వారి లాగానే జీవించే హక్కు కలదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత ్సవం సందర్భంగా గురువారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు గల మానసిక ఆరోగ్యవార్డును సందర్శించి అక్కడున్న మానసిక వికలాంగులకు ఆపిల్ పండ్లు పంచిపెట్టారు. అనంతరం అక్కడున్న మానసిక వికలాంగులను చూసుకునే తల్లిదండ్రులకు ఇతర పరిచారకులకు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల ఆరోగ్యసంరకక్షణ హక్కు, అస్తి హక్కు మొదలైన వాటితో మొదలైన వాటితో సహా మానసిక రోగులకు హక్కులు, మానసిక రోగులను రక్షించడం, వైద్యచికిత్సలు అందించడం వంటి విధుల గురించి తెలియజేశారు. మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగితే కఠిన చర్యలు కలవని తెలిపారు. మీకు ఏవిధమైన న్యాయసహాయం కావాలంటే కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయసహాయం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు, మానసిక వికలాంగుల తల్లిదండ్రులు ఇతర పరిచారకులు పాల్గొన్నారు.



# మేలైన యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమం

**నంద్యాల టెక్కె, 10 అక్టోబర్, ప్రభాతవార్త:** నంద్యాల మండలం బిల్లల్లాపురం గ్రామంలో గురువారం మేలైన యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తూ వరిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో రైతులు తక్కువ ఖరు ్చతో నాణ్యమైన దిగుబడిని పొందవచ ్చన్నారు. ప్రతి ఎకరానికి 6లింగార్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చీడపీడల ఉనికిని గుర్తించి అందుకు అనుగుణంగా పురుగు మందులను పిచికారి చేయాలని, పసుపురంగు జిగురు అట్టలు ఎకరానికి 8 నుండి 10 ఏర్పాటు చేసుకుని అక్కడక్కడ పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సూక్ష్మదాతులోని నివారణకు జింకు సల్ఫేడ్‌ను రెండు గ్రాముల లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, అలాగే పొలంలో నీటిని తీసివేసి ఆరబెట్టి మరుసటిరోజు నీటిని పెట్టుకోవడం వల్ల సుడిదోమ ఉధృతిని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయకుడు శివ నాయక్, గ్రామరైతులు పాల్గొన్నారు.



# పెండింగ్ గృహనిర్మాణాల బిల్లుల చెల్లింపులకు చర్యలు

పాములపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త: పెండింగ్ గృహనిర్మాణాల బిల్లుల చెలి ంపునకు చర్యలు చేపడుతున్నట్లు హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ గృహనిర్మాణం పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలో 600 గృహనిర్మాణాలకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వేంపెంట గ్రామంలో దాదాపు 40కి పైగా గృహనిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో గృహనిర్మాణాలను పరిశీలించి తుది నివేదికను రూపొందిస్తున్నామని చెప్పారు. అర్హులైన లబ్దిదారులకు బిల్లుల చెల్లింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేస్తామని వెల్లడించారు.

# మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన యతి నర్సింఘానంద్‌పై చర్యలు తీసుకోండి

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన యతి నర్సింఘానంద్‌పై చర్యలు తీసుకోవాలని అల్ జమాత్ ముస్లీం సంఘ పెద్దలు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యతి నర్సింఘానంద్ యావత్ మానవాళి ప్రవక్త మహమ్మద్ (నల్లల్లాహు అలైహి వసల్లం)పై ద్వేష ప్రసంగం చేసినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవక్త మహమ్మద్ ఆలోచనలు, మానవత్వంపై ఆయన బోధనలు ప్రపంచంలోని ముస్లీంలు మరియు ముస్లీంయేతరులందరికి ఎంతో ప్రీతికరం. ఆయన చేసిన మానవత్వపు పనులకు ఎందరో గొప్ప గొప్ప రచయితలు, ఆయనపై పుస్తకాలు రాశారు. అలాంటి వ్యక్తిపై కేవలం తమ ఉనికికోసం మరియు రాజకీయ లబ్దిపొందడం కోసం మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన యతి నర్సింఘానంద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కర్నూలు కుల్ జమాత్-మజ్లీస్ కర్నూలు జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషాను కలిసి వినతిపత్రం ఇచ్చి అతనిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ముక్తిసయ్యద్ మన్సూర్ అహమ్మద్, సయ్యద్ షఫీ పాషా ఖాద్రీ, సయ్యద్ జాకీర్ అహ్మద్ రషాది, అబ్దుల్ రహిమాన్, సయ్యత్ మహమూద్ పీర్, షేక్ జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలులోకి తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న మరో హామీని కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. రా ష్ట్రంలో దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలి ్పస్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఆలయ సాంప్రదాయాలు, ఆగమ, వైదిక వ్యవహారాల్లో దేవదాయశాఖ కమిషనర్, రీజనల్ జాయింట్ కమిషనర్, డిప్యూటి కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, చివరక ఈఓలు సైతం జోక్యం చేసుకోవడానికి వీలులేకుండా అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. గత వైసీపీ పాలనలో ఆలయాల్లో అధికార, రాజకీయ జోక్యం మితిమీరిపోయింది. ఆలయాల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాల్లో ఆ పార్టీ నాయకులు జోక్యం చేసుకొని నిర్వహణను భ్రష్టు పట్టించారు. దీంతో ఎన్నికల ప్రచారంలో దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తు నాడు చంద్రబాబు హామి ఇచ్చి నేడు ఆ హామిని నిలబెట్టుకున్నారు.

# శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారికి బంగారు కమ్మల వితరణ

**కొలిమిగుండ్ల, అక్టోబర్10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న నేలబెలుం శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి ఆలయ చైర్మన్ బాలవెంకటరెడ్డి బంగారు కమ్మలు వితరణ చేశారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి శ్రీ మల్లేశ్వరస్వామి మరియు శ్రీ భ్రమరాంభ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.15వేలు విలువ చేసే బంగారు కమ్మలను ఆయన వితరణ చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారికి బంగారు కమ్మలు అలంకరించి పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి కావడంతో నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు చెందిన పలువురు శ్రీ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



# విజేతలకు బహుమతులు ప్రధానం

**చాగలమర్రి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

స్తానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 53వ సీనియర్ మ్యాన్ హ్యాండ్ బాల్ పోటీలు ముగియడంతో గెలుపొందిన క్రీడాకారులకు చక్రం బీడి అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్, హెచ్.ఎం.కోటయ్య, ఉమర్ జ్యువెలర్స్ అధినేత కిజర్ ఇంతియాజ్ లు బహుతులను అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతు మూడవబహుమతి కర్నూలు జిల్లా జట్టుకు, రన్నర్స్ వెస్ట్ గోదావరి, ఛాంపియన్ వైజాగ్ జిల్లాకు చెందిన క్రీడాకారులకుకప్పులు అందజేయడం జరిగిందన్నారు. క్రీడలు జరిగేందుకు వై.ఎస్.ఆర్.సి.పి.రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేఖ బాబులాల్ రెండు రోజులు క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించారని, బహుమతులను ఇచ్చేందుకు దాతలు సహాకరించారని వారు తెలిపారు. ఇలాంటి క్రీడలను మళ్ళి నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్వి శ్రీనువాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామాంజనేయులు, రంగం ప్రతినిధులు దాదాపీర్, షేక్‌షావలి, అబుబకరఖ్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**– ఘనంగా అమ్మవారిశాలలో దుర్గాష్టమి వేడకలు**
**– కోరిన కోరికలన్నీ నెరవేర్చడంలో దయగల తల్లి దుర్గాదేవి**
**– ఆలయ అర్చకులు వసంతలక్ష్మి**

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారంనాడు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో ఆశ్వయుజ శుద్ధ అష్టమి గురువారం పూర్వాషాఢ నక్షత్రంలో దుర్గాదేవి అష్టత్తర శతనామావళి పఠించారు. శ్రీదుర్గా, కాళికా మూల మంత్ర హోమం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ నవరాత్రి ఏడవ రోజున పూజింపబడే దుర్గామాత యొక్క అత్యంత భయంకరమైన మరియు హింసాత్మక రూపంగా కాళికాదేవత అని నమ్ముతారు. శుంభ మరియు నిశుంభ అనే రాక్షసులను చంపడానికి పార్వతీదేవి తన దివ్యమైన బంగారు చర్మాన్ని ఒలిచినప్పుడు కాళరాత్రి దేవి ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. ఆమె తన భక్తులను రక్షించడంలో మరియు వారి కోరికలన్నింటినీ నెరవేర్చడంలో దయగలదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్తా, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.



# విజేతలకు సర్టిఫికేట్లు ప్రధానం

**ఆదోని, అక్టోబరు 10, ప్రభాతవార్త**

యువత కోసం కంప్యూటర్ బేసిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ శిబిరం పీపుల్స్ పాఠశాల నందు పాల్గొని విజేతలైనటువంటి యువతీ, యువకులకు ఎమ్మెల్సీ డా.ఎ మధుసుదన్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను గురువారం ఫెయిత్ హోం నందు అందచేశారు. ఈ కార్యక్రమంలో దానియేలు, ప్రేమ్‌కుమార్, విలేకర్లు దేవదాసు, పీపుల్స్ పాఠశాల స్టాఫ్ మనోజ్, శాజియ, ఉషారాణి, సుమంత్, ప్రేమ్‌కుమార్, తల్లిదండ్రులు, క్షేత్ర నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. అందరికి తేనేటి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# గొర్రెల సహకార సంఘం డైరెక్టర్‌గా యుగంధర్

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త;** ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల సహకార సంఘం డైరెక్టర్ యుగంధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గడివేముల మండల కురువ సంఘం నాయకుడు పాపారాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 మంది డైరెక్టర్లకు గానూ గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన కురువ యుగంధర్‌ను డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. గడివేముల మండలానికి డైరెక్టర్ పదవి రావడానికి కారణమైన కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, కర్నూలు 25వ వార్డు కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన రాము అనే ఆటో కార్మికుడు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గడివేముల సీఐటీయూ ఆటో యూనియన్ కార్మికులందరూ తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. కార్మికుడు చనిపోవడంతో యూనియన్ తరపున రూ.18 వేలు నగదును మృతుడు రాము భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా ఆటో యూనియన్ కార్మికులు చనిపోతే తమవంతు సాయంగా ప్రతిఒక్క కార్మికుడికి ఆర్థిక సాయం అందజేశామని, రాబోవు రోజుల్లో కూడా మా కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా గడివేముల సీఐటీయూ ఆటో యూనియన్ ముందుండి ఆర్థిక సాయం అందించి ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సామన్న, బాలు, రాజు, నాగలక్ష్మయ్య, మాచర్ల మల్లి, వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# మహిషాసుర వర్ధినిగా అమ్మవారు

**చాగలమర్రి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** దసరా ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా చాగలమర్రిలో మహిషాసుర వర్ధినిగా మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మహిషాసుర వర్ధినిగా ప్రత్యేక అలంకరణలో గురువారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక రూపాల్లో దర్శనం ఇచ్చిన అమ్మవారికి రుద్రాభిషేకం, నవగ్రహ జపములు, స్వస్థివాచకం, దేవి నవగ్రహ భాగవత పారాయణం తన్మయ సూక్తం దీక్ష హోమం సుదర్శన మూలమంత్ర హోమం మంగళ తీర్థప్రసాదం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదార లక్ష్మణబాబు ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో అమ్మవారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు ముడియం నరసింహులు, కిరణ్ కుమారి మాధవ, నరసింహ్మయ్య, అంబిక శ్రీధర్, సుకన్య బింగుమల్ల రామశేషయ్య, రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ధర్మపత్ని విజయలక్ష్మిలు ఉభయ దాతలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ కోశాధికారి ముడియం మాధవ, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు నవతా ప్రసాద్, మల్లికార్జున, బాబు, ఉపాధ్యాక్షుడు ముడియం రామక్రిష్ణ, కార్యదర్శి ముడియం గోపాలక్ష్మి, సంయుక్త కార్యదర్శి ముడియం వెంకటరమేష్, ఉపాధ్యాక్షుడు మంచి కంటి సురేష్‌బాబు, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గ మాతకు ప్రత్యేక పూజలు

**తుగ్గలి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన దుర్గామాతకు గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి ప్రతిరోజు అమ్మవారికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 8వరోజు దుర్గామాత అవతారంలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు. అలాగే ప్రతిరోజు దుర్గమాత చరిత్రను ప్రజలకు వినిపించారు. ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద గ్రామపెద్దల సమక్షంలో కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో హోటల్ రామాంజి, సెంట్రింగ్ వర్క్ బ్రహ్మయ్య, బొగ్గుల మోహన్, నబి, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్‌తో పాటు మరింతమంది భక్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తెర్నేకల్ గ్రామాన్ని సందర్శించిన జోనల్ మలేరియా ఆఫీసర్ లక్ష్మినారాయణ

**దేవనకొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామాన్ని జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మరియు జిల్లా మలేరియా అధికారి నూకరాజు మరియు ఏఎంఓ చంద్రశేఖర్‌లు గురువారం గ్రామాన్ని సందర్శించి గతంలో వచ్చిన డెంగ్యూ కేసులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్ పనులపై శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో స్ప్రేయింగ్ చేయించాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, వారానికి ఒకసారి స్ప్రే చేయించాలని సర్పంచ్ అరుణ్‌కుమార్‌కు సూచించారు. డెంగ్యూ కేసులు తగ్గేంతవరకు వైద్య సిబ్బంది గ్రామాలలో ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేయాలని, మెడికల్ క్యాంపు వారం రోజుల పాటు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అరుణజ్యోతి, వెంకటేశ్వర్లు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, సూపర్‌వైజర్ రంగస్వామి, ఏఎన్ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.



# శనగ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి

**:-మండల వ్యవసాయాధికారి జీరా గణేష్**

**మంత్రాలయం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీ శనగ విత్తనాలనుతప్పకుండా వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరాగణేష్ అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శనగ విత్తనాలు అవసరమయిన రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న రైతుసేవా కేంద్రాలను సంప్రదించవచ్చన్నారు. ఈ రబీ సీజన్‌కు గాను ప్రభుత్వం రాయితీ విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు అవసరమయిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. శనగ విత్తనాలు ప్రభుత్వం ధర క్వింటాల్‌కు రూ.9400 కాగా రాయితీ రూ.2350 పోను మిగతా రూ.7050 రైతులు చెల్లించాలన్నారు. కావున మండలంలోని రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.



# శ్రీమఠం యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలి

**:-సిపిఐ నాయకులు భాస్కర్‌యాదవ్**



**మంత్రాలయం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి భక్తుల ప్రాణాలను కాపాడడంలో శ్రీమఠం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వీడాలని సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గతమూడు రోజులక్రితం కర్ణాటక భక్తుడు తుంగభద్ర నదిలో పడి చనిపోవడం చాలా దారుణమన్నారు. శ్రీమఠం యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే భక్తుడు ప్రాణాలు కోల్పోయాడన్నారు. తుంగభద్ర నదీతీరంలో భక్తులకు సరైన సౌకర్యాలు లేనికారణంగా అమాయక భక్తులు తమవిలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. శ్రీమఠంలో హుండీలు ఏర్పాటు, నూతన వసతి గృహాల నిర్మాణాలపై ఉన్నశ్రద్ధ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో లేదని విమర్శించారు. తుంగభద్ర నదీతీరంలో నూతన కొలను ఏర్పాటు చేస్తామని చెప్పిన పీఠాధిపతి నేటివరకు కొలను ఏర్పాటు చేయలేదన్నారు. అనంతరం డిటి గురురాజారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మణ్ణ నాయక్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అంకరణలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి

**నందికొట్కూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల సంధర్భంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ప్రత్యేక అలంకారంలో శ్రీ దుర్గాదేవి గా భక్తులకు దర్శశన మిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సుప్రబాత సేవా, కార్యక్రమంతో పాటు అమ్మవారికి. అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు. సాయంత్రం దంపతులచే క్షీర తర్పణం, జ్యాన జ్యోతిష్య పీఠాధిపతులు బ్రహ్మశ్రీ మాడుగుల నాగేంద్రశర్మ వారిచే శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహాత్యం మరియు నవరాత్రుల ఉత్సవముల గురించి ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దిండుకుర్తి నాగేశ్వరరావు, కోశాధికారి బీంశెట్టి జయరాం, వాసవి సేవాదళ్ అధ్యక్షుడు గ్రంధి కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు మాకా లక్ష్మయ్యశెట్టి, ఆవోపా అధ్యక్షుడు కల్కి శ్రీనువాసులు, అదనపు కార్యదర్శి బచ్చు శ్రీనువాసులు మహిళలు పాల్గొన్నారు.



**IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU**
**O.S. No. 132/2018**
BETWEEN:
T.Kotta Reddy ...Plaintiff
and
N.Kesava Reddy ...Defendant
**NOTICE TO THE DEFENDANT**
**To,** N.Kesava Reddy, S/o Subba Reddy, Correspondent of Kesava Reddy Concept Schools and Business, R/of Kesava Reddy Concept School, Nandyal Town and Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 25-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.Raghunatha Reddy, K.V.Ramana Reddy
Advocates, Anantapuramu

# లేబర్ మొబిలైజేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి




**నంద్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్తప్రతినిధి**

మహాత్మగాంధీ జాతీయ గ్రామాణ ఉపాధి హామీ పథకము కింద వేతనదారులమొబిలైజేసన్ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతివారము 1.5లక్షలు పనిదినాలు కల్పించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి ఎపిఓ క్షేత్రస్థాయి అదికారులను అదేశించారు. గురువారము కలెక్టరేట్‌లోని ఎల్ఐసి వీడియో కాన్ఫరెన్సు హాల నుండి ఉపాది హామీ పథకము కింద నిర్దేశించాన లేబర్ బర్జెట హర్టికల్చర్ అవెన్యూ ప్లాంటేషన పనులు సంగత ప్లాంటేషన్ పనులు బ్లాక్ ప్లాంటేషన్ పనులు ఫారం ఫండ్ రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి జనార్ధనరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్సు ద్వారా క్లస్టరల వారిగా సమీక్షించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఉపాది మామీ పథకముకింద నిర్దేశించిన పెండింగులో ఉన్న పనులపై ప్రతే ్యక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని యంపిడోల ఎపిడిలు క్షేత్రస్థాయి సిబ్బందిని అదేశించారు. లేబర్ బజ్జెట మొబిలైజేషన్‌లో వెలుగోడుజూపాడుబంగ్లా పగిడ్యాల బనగానపల్లె, సంజామల నంద్యాల ఉయ్యాలవాడ చాగలమ్రిగడివేముల మండలల్లో లేబర్ మొబిలైజేషన్ అద్వాన రీతిలో ఉందన వచ్చేవారములో ప్రగతి కపనబడకపోతే సంబందిత అదికారులపై చర్యలు తీసుకుంటామన్నారు బారాత ప్రభుత్వం300రూపాయలు వేతనం ఇసు_ంటే కొలతలప్రకారము చేయించకపోవడము విచారకరకమన్నారు. జిల్లాఓ వారమంతా కలిపి 54వేల పనిదినాలు కలి ్పంచారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతివారము 1.5లక్షల పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. హర్టికల్చరు కింద పెండింగులో ఉన్న ప్లాంటేషన్ పనులు ఈ వారం పూర్తి చేయాలని ఎపిడిఓను అదేశించారు. ఉపాది హామీ పనుల కల్పనపై ప్రణాళిక పక్కాగా ఉండాలని అ మేరకు వేతనదారులతో కొలతల ప్రకారము పనులు చేయించేందుకు ఎపిడిఓ సాంకేతిక సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న 1.5ఎకరాలు బ్లాక్ ప్లాంటేషన్‌ను పూర్తి చేయాలన్నారు.55 ఫారం పాండ్లకుఎ గాను 47పూర్తి చేశారని బనగానలపై కొత్తపల్లియిదుతూరు రుద్రవరములో ఉన్న పెండింగుఫారం ఫండ్ నిర్మానాలుఈ వారంలోపూర్తి చేయాలన్నారు. 14నుండి పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు జిల్లా వ్యాప్తంగా మంజూరు చేసిన 1026 పనులను స్థానిక ప్రజాప్రతినిదులతో ప్రారంబించి గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్ ్టరు అదేశించారు. సిసరోడ్డు బిటి రోడ్లు తదితర అబివృద్ది పనులను అందరినీ సమన్వయం చేసుకుని షెడ్యూల్ ప్రకారము ప్రారంబించేందుకు ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు అదేశించారు.

# స్టెమి ప్రోగ్రామ్ పెట్టిన తర్వాత గుండె జబ్బులను త్వరగా గుర్తించడానికి వీలవుతుంది



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

ఏపీ ప్రభుత్వం స్టెమి ప్రోగ్రామ్ పెట్టిన తర్వాత గుండె జబ్బులను తొందరగా గుర్తించడానికి వీలవుతుంది. ఏవరైనా గుండె జబ్బుల లక్షణాలు ఉంటే వాళ్ల దగ్గరలోని సిహెచ్‌సికి వెళ్లితే అక్కడ వారికి ఈసిజీ తీసి డాక్టర్ల సలహా తీసుకుంటారు. అవసరమైతే వారికి రూ.40 వేల విలువగల త్రాంబోలైసిస్ ఇంజక్షన్ ఇచ్చి దగ్గరలోని పెద్దాసుపత్రికి పంపిస్తారు. పెద్దాసుపత్రిలో వారికి అంజియోగ్రాము అవసరమైతే స్టెంట్ కూడ వేస్తారు. కొందరికి బైపాస్ సర్జరీ కూడ అవసరమవుతుంది అటువంటివి కూడ ఎన్టీఆర్ వైద్యసేవలో గుండె జబ్బు పేషెంట్లకు ఉచితంగా చేయడం జరుగుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కిందటి వారంలో ఐదు మంది పేషెంట్లకు బైపాస్ సర్జరీ బీటింగ్ హార్ట్ పద్దతిలో విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. సరస్వతి ఆశోక్‌నగర్, రామలింగేశ్వరి రుద్రవరం, శ్రీనివాసులు మంత్రాయం, కనకన్న పలుకూరు, గౌస్ దేవనకొండకు చెందిన వీరంతా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గుండె జబ్బులు ఇప్పుడు ప్రతిఒక్కరికి వస్తున్నాయి ప్రతిఒక్కరు క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి, సరైన వ్యాయామం తప్పనిసరి, డయాబెటిస్, రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి, ధుమపానం, మద్యపానం అలవాటుకు దూరంగా ఉండాలన్నారు. ఈఆపరేషన్లలో సహకరించిన కొండారెడ్డ మత్తుమందు వైద్యులకు, రవీంద్ర, హిమబిందు సర్జరీ వైద్యులకు నర్సి ంగ్ సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమానికి సిటివిఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవీంద్ర, మెడికల్ అఫీసర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్**



**పాములపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని ఇస్కాల గ్రామంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబుల అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవ పడరాదని తెలిపారు. భూ తగాదాలు, అస్తి పంపకాలు, వివాహేతర సంబంధాలు గొడవలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి పద్దతులు నేర్పించాలని అన్నారు. అన్‌లైన్ గేమ్స్, అన్‌లైన్ లోన్ల వల్ల నష్టపోతున్నారని వివరించారు. బాల్య వివాహాలు చేయరాదని చెప్పారు. కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడరాదని తెలిపారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోని 13,326గ్రామాల్లో అభివృద్ధి పనుల కొరకు 15వ ఆర్థికసంఘం ద్వారా రూ.2 వేల కోట్లను జాతీయ గ్రామీణ ఉపాధి హామి ద్వారా రూ.4,500 కోట్లను మొత్తం రూ.6,500 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ఏపీ పంచాయితీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ద్వారా కృతజ్ఞతలు బిర్రు ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం ముఖ ్యమంత్రికి వినతిపత్రం సమర్పిస్తు గత ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థను



ప్రవేశపెట్టి వాటిలో పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇచ్చేది ఒకరు పనిచేయాలని అదేశించేది ఇంకోరు, హాజరు చూసేది మరోకరు, పనితీరు విశ్లేషించేది ఇంకోరు. ఇలా వున్న వ్యవస్థలో ఏవరి అదేశాలు పాటించాలో తెలియని అయోమయంలో సచివాలయ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఈవ్యవస్థను ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో మా రాష్ట్ర కమిటీ అనేక సార్లు గత రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని ఈ వ్యవస్థను వెంటనే ప్రక్షాళన చేసి గ్రామ పంచాయితీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటుచేసి ఆ సచివాలయంలో పనిచేసే సిబ్బందిని పూర్తిగా గ్రామ పంచాయితీ అధీనంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి తప్పక సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేసి గాడిలోపెడతానని హామి ఇచ్చారని బిర్రు ప్రతాపరెడ్డి తెలిపారు.

# రతన్ టాటా మృతి బాధకరం

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

దిగ్గజ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా మరణవార్త తనను ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. రతన్ టాటా ఆలోచన విధానంతో టాటా గ్రూప్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లారని చెప్పారు. ఆయన ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని మంత్రి టీజీ కొనియాడారు. భారతదేశంలో పారిశ్రామిక రంగం ఎదుగుదలకు ఆయన ఎంతో కృషిచేశారన్నారు. రతన్ టాటా జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు.

# ఈనెల 11 వరకు మద్యంషాప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు



**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** మద్యం షాప్‌లకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువును ఈనెల 11వ తేది వరకు పెంచినట్లు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ వి.రాముడు తెలిపారు. గురువారం స్థానిక బనగానపల్లె పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె మండలంలో 7 మద్యం షాప్‌లు ఉండగా ఇప్పటి వరకు 78 దరఖాస్తులు వచ్చాయన్నారు. అవుకు మండలంలో 2 మద్యం షాప్‌లకు 26 దరఖాస్తులు వచ్చాయని, కొలిమిగుండ్ల మండలంలో 3 షాప్‌లకు 15 దరఖాస్తులు వచ్చాయన్నారు. బనగానపల్లె నియోజకవర్గం ఎక్సైజ్ పరిధిలో బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండలాలు వస్తాయని ఇప్పటి వరకు 119 దరఖాస్తులు వచ్చాయన్నారు. నియోజకవర్గంలో తక్కువ దరఖాస్తులు రావడంతో ఆశావాహులు, దరఖాస్తుదారుల నుండి మరిన్ని దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం మరీ రెండు రోజులు అనగా ఈనెల 11వ తేది సాయంత్రం 7గంటల వరకు గడువు పెంచిందని ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే రూ.10కోట్ల వ్యాపారం చేస్తే రూ.2కోట్లు ప్రభుత్వమే ఫిక్స్ చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు వర్ధనాదేవి, లక్ష్మణదాస్, ఎస్ఐ కమలాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి మండలానికి మూడు మద్యం షాపులు



**ప్యాపిలి అక్టోబరు10(ప్రభాతవార్త):** డోన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ప్యాపిలి మండలానికి మూడు మద్యం షాపులను ప్రభుత్వం కేటాయించిందని ఎక్సైజ్ ఎస్సై సోమశేఖర్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన పా త్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యంషాపులకు టెండర్లు వేయడానికి శుక్రవారం సాయంత్రం ఏడు గంటల వరకు సమయం ఉందని, టెండర్ ఫారం కోసం రెండు లక్షల రూపాయలను ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. ఈ నెల 14న నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద టెండర్లను తెరుస్తారని, మద్యంషాపులు వచ్చిన వారు ప్రభుత్వానికి డిపాజిట్‌ను చెల్లి ంచాల్సి ఉంటుందని, మద్యంషాపును మండలంలో ఎక్కడైన నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. ఒక్కొక్కషాపుకు 65 లక్షల రూపాయలను డిపాజిట్‌గా చెల్లించాలని, ఆసక్తి కలిగినవారు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్యాపిలి ఎస్సై మధుసూధన్‌రావు పాల్గొన్నారు.

# మల్యాల పంప్‌హౌస్ ను పరిశీలించిన కమీషనర్



**నందికొట్కూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** పట్టణానికి తాగ్రు సరఫారా అవుతున్న మల్యాల పంప్‌హౌస్‌ను మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి గురువారం పరిశీలించారు. ఈ సంధర్భంగా వర్కర్స్ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. అలాగే ఎన్ని మోటార్స్ ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయి, క్లోరినేషన్ వాటర్ ప్యూరిఫైయింగ్ పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎబియం పాలెం కాలనీలో ఉన్న డ్రైనేజీలు,వీధి దీపాల సమస్యలు తెలుసుకొని పరిష్కారించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, పాలెం టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, రాజన్న, కళాకర్, జనసేన నాయకులు పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో పి.డి.ఎస్. బియ్యం పట్టివేత



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్10, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రం మన్ననూర్ గ్రామంకు చెందిన ముగ్గురు వ్యక్తులు శ్రీశైలం టోల్గేట్ నుండి అక్రమంగా పి.డి.ఎస్.బియ్యంను తరలిస్తుండగా వారిని పట్టుకోని అరెస్ట్ చేయడం జరిగిందని శ్రీశైలం ఒకటవ పట్టణ సర్కిల్ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు తెలిపారు.వారి వద్ద నుండి 400 కేజిల పిడియస్ బియ్యంను,అటోను సీజ్ చేయడం జరిగిందని చెప్పారు.పోలిసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఆవుల నాగరాజు,నడిగడ్డ గ్రామం,పల్నాడు జిల్లా,గోల్ల పాపారావు నడిగడ్డ గ్రామం పల్నాడు జిల్లా,మూడవత్ మల్లేష్ మన్ననూర్ గ్రామంకు చెందిన వారని పేర్కన్నారు.అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిని పట్టుకున్న సిబ్బంది రఘునాధుడు,నానునాయక్,మహేష్,శివ మహేందర్‌రెడ్డి,నాగవేణిలు పాల్గోనడం జరిగిందని వివరించారు.

# వ్యాపార సముదాయము నందు సి.సి.కెమరాలు తప్పని సరి



**నందికొట్కూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని వ్యాపార సముదాయాలలో అలాగే ఇతర దుకాణాలలో తప్పని సరిగా నాలుగు మెగా ఫిక్సల్‌కు తక్కువ కానీ రెండు కెమరాలను యజమానులు ఏర్పాటు చేయాలని పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కెమరాలు లేని షాప్స్‌కు ప్రజా భద్రత చట్టం కింద ఓనర్స్‌కు త్వరలో నోటీసులు పోలీసు డిపార్ట్‌మెంట్ నుండి ఇవ్వబడుతాయని, నోటీసు కున్న 15 రోజులలోపు కెమరాలు ఏర్పాటు చేసుకోని ఎడల తనిఖీలు చేసి లేని వారికి మోదటగా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అప్పటికి కెమరాలు ఏర్పాటు చేసుకోని ఎడల గౌరవ కోర్ట్ ప్రొసిడింగ్స్ ద్వారా షాపులు మూసివేయడానికి చర్యలు తీసుకొనబడుతాయని పట్టణ సి.ఐ.తెలిపారు.

# జోగులాంబ అమ్మవారి దర్శనంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న జోగులాంబ అమ్మవారిని గురువారం సాయంత్రం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారు మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రథోత్స వ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి అమ్మవారి ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. కంగాటి వాసంతమ్మ, కంగాటి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె పంచాయతీ ఈవోగా సతీష్ కుమార్‌రెడ్డి

**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:**



బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ కార ్యనిర్వహణాధికారిగా బొమ్మిరెడ్డి సతీష్ కుమార్‌రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఈవో హరిప్రసాద్ అవుకు మండలానికి బదిలీ కావడంతో కడప జిల్లా పెద్దముడియం మండలం పెద్ద పసుపల గ్రామ పంచాయతీ ఈవోగా పనిచేస్తున్న సతీష్ కుమార్‌రెడ్డిని ఉన్నతాధికారులు బనగానపల్లె మేజర్ పంచాయతీ ఈవోగా బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో తాను ఇక ్కడే ఈవోగా పనిచేశానని పంచాయతీ గురించి తనకు పూర్తిగా అవగాహన ఉందని, ప్రజలు, సిబ్బంది సహకరంతో పంచాయతీ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అలాగే ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

# మద్యం దుకాణాలకు టెండర్లు వేయండి

**పాములపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

మద్యం దుకాణాలకు అసక్తిగల వారు టెండర్లు వేసుకోవాలని ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిశోర్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన పాములపాడులో మద్యం దుకాణాలకు ధరఖాస్తు చేసుకోవాలని ప్లెక్సీని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ టెండర్‌లో అసక్తిగల వారు నిర్భయంగా ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. శుక్రవారంతో మద్యం టెండర్ల గడువు ముగుస్తుందని అసక్తిగల వారు టెండర్లలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆత్మకూరు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్‌లైన్ విధానంలో కూడ టెండర్లు వేయవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిళ్ళకు బయపడకుండ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# నవదుర్గల వేషధారణలో ఆర్యవైశ్య మహిళలు

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త;**

గడివేములలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారంనాడు ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలకు నవదుర్గల వేషధారణ వేయించారు. అలాగే చిన్నారులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు భక్తి పాటలకు నృత్య ప్రదర్శన చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశయ సంఘం అధ్యక్షుడు మధుసూదనగుప్త మాట్లాడుతూ చిన్నారులు నృత్య ప్రదర్శనలు బాగా చేశరని, మున్ముందు ఇంకా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని, అద్భుతంగా ప్రదర్శనలు చేయాలన్నారు. నవదుర్గ వేషధారణ దసరా శరన్నవ రాత్రి ఉత్స వాల్లో హైలెట్‌గా నిలిచిందన్నారు. ఆర్యవైశ్య సోదర, సోదరీమణులను ఆకట్టుకునేవిధంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా చూస్తామన్నాఉ. అలాగే ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ నవ దుర్గల వేషధారణ చాలా బాగా వేశరని, వేషధారణ వేయించుకోవడానికి సోదరీమణులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోదరీమణులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చిన్నారుల నృత్య ప్రదర్శన చాలా బాగా చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్త, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి



సి.వి.రమణయ్య, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

# ట్రెజరీ ఆఫీస్‌లో ఆ అధికారికి..బదిలీ లేదా..!

- గత తొమ్మిదేళ్ల నుండి ఇక్కడే తిష్ఠ వేసిన ఆ అధికారి
- ముగ్గురు ఎస్టీవోలు మారినా ఆ అధికారి బదిలీ కాకపోవడం పై మర్మమేంటి
- డిప్యూటేషన్ పై గత తొమ్మిదేళ్ల నుండి ఇక్కడే పనిచేస్తున్న ఆ అధికారి
- ఆ అధికారిని బదిలీ చేయకపోవడమేంటి

**ఆలూరు రూరల్, అక్టోబర్10, ప్రభాతవార్త:**

ఆలూరు ట్రెజరీ ఆఫీస్‌లో గత తొమ్మిదేళ్ల నుండి ఇక్కడే పనిచేస్తున్న ఆ అధికారి ఇంతవరకు బదిలీ కాకుండా తన పలుకుబడితో ఇక్కడే పనిచేస్తు నా ్నరు. అంతే కాకుండా విధులకు సక్రమంగా హాజరుకాకుండా తన ఇష్టమొచ్చినప్పుడు రావడం, పోవడం ఆయనకు మాములైపోయింది. కొందరి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ విషయంలో, ఉద్యోగులకు రావాల్సి న బెనిఫిట్స్ రావాలంటే ఈ అధికారికి మామ్ముళ్లు ఇచ్చుకోవాల్సిందేనంటూ కొందరు ఉద్యోగస్థులు వాపోతున్నారు. ఈ అధికారి తోటి ఉద్యోగస్తులతో కూడా సత్ప్రవర్తన తో మెలగకుంగా ఇష్టానురీతిగా వ్యవహరిసు _న్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధుల సమయంలో ఆఫీస్‌లో లేకుండా బయట తిరుగుతూ బాతకానిలు కొడుతూ కాలయాపన చేస్తుంటాడు. పని నిమిత్తం కార్యాలయానికి వచ్చే రిటైర్డ్ ఉద్యోగులు ఆయన కోసం వేచి చూడాల్సి వస్తుంది. ఇదే విషయం పై ఎస్టీవో శ్రీనివాసులు ను వివరణ అడగ్గా అన్ని డిపార్ట్‌మెంట్లలోని




ఉద్యోగులకు బదిలీలు అయ్యాయని కాని మా డిపార్ట్‌మెంట్‌కు ఇంతవరకు ఆర్డర్స్ రాలేదని ఇక్కడ సిబ్బంది కొరత ఉండడం వల్ల పై అధికారులు ఆ ఉద్యోగిని కొనసాగిస్తున్నారన్నారు. ఇక్కడ సిబ్బంది కొరత ఉందని మొత్తం సిబ్బందిని నియమించాలని జిల్లా అధికారులకు తెలిపామని ఎస్టీవో తెలియజేశారు.